# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి పూజలు



**సూర్యాపేట, జూలై 29 (మనం ప్రతినిధి):** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వర స్వామి, ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో మంగళవారం నాగుల చవితి సందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు.పంచామృతాలతో నాగ ప్రతిమకు అభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, సాయి శర్మలు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. దేవాలయాలలో నాగేంద్రున్ని కీర్తిస్తూ మహిళలు భక్తిభజనలు చేశారు.




మనం

నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం |30 | జూలై | 2025| పేజీ : 5


# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ



- పేదలకు సన్నబియ్యం అందిస్తున్నాం
- పేదల సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నాం
- ప్రతి నెల ఒక్కొక్కరికి 6కేజీల సన్నబియ్యం
- భువనగిరి అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- పదేండ్లే బీఆర్ఎస్ పేదలపై దృష్టి పెట్టలేదు
- ప్రజాపాలనలో పేదలకు కడుపు నిండా తిండి
- మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం
- మంత్రి అడ్లూరిలక్ష్మణ్‌కుమార్

2 లో

- భువనగిరి, మనం ప్రతినిధి

# నాణ్యతకు... తిలోదకం...!



2 లో

- ముత్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనుల్లో బయట పడుతున్న వైనం
- ప్రజాధనానికి గండి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు
- గుత్తేదారుల నుండి అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందాయని ఆరోపణలు
- ఇప్పటికైనా పనుల నాణ్యత పై జిల్లా యంత్రాంగం దృష్టి సారించటం అవశ్యం

-కోదాడ, మనం న్యూస్



3 లో

- సూర్యాపేట, మనం ప్రతినిధి

# మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

- వారంలో 350 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు
- పట్టుబడ్డ వారిలో 8 మందికి ఒక్కరోజు జైలు ఇతరులకు జరిమానా
- జిల్లా ఎస్పీ కె నరసింహ

# నాణ్యతకు... తిలోదకం...!

కోదాడ నియోజకవర్గం మునగాల మండల పరిధిలోని బరాకత గూడెం నుండి ముకుందాపురం వరకు లక్షలాది ఎకరాలకు సాగునీటిని సమర్థవంతంగా అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముత్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనుల నాణ్యత చూస్తే ప్రజలు విశ్వసనీయానికి గురవుతున్నారు. ఈ పనుల లక్ష్యం నీటి లీకేజీ నివారించి సాగునీటి సరఫరాను మెరుగుపరచడం, రైతులకు లాభాదాయకమైన వ్యవసాయ ఉత్పాదకతను పెంచటం లక్ష్యంగా ఉన్నాయి. అయితే ఈ పనులు నాణ్యత ప్రమాణాల కు కాంట్రాక్టర్లు తినోదకం పాడినట్లు తెలుస్తోంది. దీంతో కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అయ్యే ప్రమాదం ఏర్పడింది.

## నాణ్యత లోపాలపై దృష్టి సారించాలి

ముత్యాల బ్రాంచ్ కాలువ లైనింగ్ పనుల్లో గుర్తించిన ప్రధాన నాణ్యత లోపాలు భారతీయ ప్రమాణాలు మరియు సాంకేతిక నిబంధనలను ఉల్లంఘించడమే కాక ప్రాజెక్టు లక్ష్యాలను నీరుగారిచేలా చేసినారు. కాలువలో పూడిక తీసి తిరిగి అదే మట్టిని శ్లోపుల్లో వాడడం. కాలువ పునరుద్ధరణలో మొదటి దశగా పూర్తిగా తొలగించి, ఫౌండేషన్ను సిద్ధం చేయాలి అయితే కాలువలో తీసిన పాత నాసిరకమైన మట్టిని తిరిగి శ్లోపుల్లో బేస్ మట్టిగా వాడినారు. దీనివలన బేస్ మట్టి నాసిరకంగా ప్రతి ఉండడం వల్ల లైనింగ్ బేస్ బలహీనంగా మారుతుంది. లైనింగ్ స్థిరత్వం దెబ్బతింటుంది నీటి ఒత్తిడిని తట్టుకోలేక లైనింగ్ లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉంటుంది కాంక్రీట్ లైనింగ్ బేస్ ఐఎస్ కోడ్ ప్రమాణాలను ఉల్లంఘించినారు. రోలింగ్ లేకుండా స్లోపుల్లో మరియు బేస్ లో లూజు మట్టిపై లైనింగ్ వేసినారు. దీనివలన లైనింగ్ వేసే ముందు బేస్ లోని లూజు మట్టిని రోలర్ తో కాంటాక్ట్ చేయాలి కానీ లూస్ మట్టి పైనే కాంక్రీట్ లైనింగ్ వేశారు. దీనివలన కాంక్రీట్ సరిగా కూర్చోదు బలహీనమైన లూజు మట్టి అండర్ బెండింగ్ కాంక్రీట్ లైనింగు బేస్ మట్టికి గ్యాప్స్ ఏర్పడడం వల్ల కాంక్రీట్ కుంగిపోయి విరిగిపోతాయి. తద్వారా నీటి ఒత్తిడికి గుర్రై లీకేజీలు ఏర్పడే ప్రమాదం ఉంది అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాంక్రీట్ మందం అత్యంత తక్కువగా 50-70 ఎంఎంఎ వరకు మాత్రమే వేశారు. డిజైన్ ప్రకారం కాంక్రీట్ లైనింగ్ కనీసం 100 ఎంఎం మందం ఉండాలి కానీ ఇక్కడ 50-70 ఎంఎం మాత్రమే వేసినారు. దీనివలన లైనింగ్ నీటి ఒత్తిడిని తట్టుకోలేక త్వరగా విరిగిపోతుంది దీనివల్ల నీటి పొదుపు లక్ష్యం నెరవేరదు మరియు మరమ్మత్తుల ఖర్చు పెరిగిపోయి ప్రభుత్వానికి భారంగా మారుతుందని పలువు రైతులు ఆరోపిస్తున్నారు.సిమెంట్ అత్యల్ప స్థాయిలో వినియోగించడం ఒక క్యూబిక్ మీటర్ కాంక్రీట్ కు డిజైన్ ప్రకారం 6 నుండి 7 సిమెంట్ కట్టలు అవసరం అయినా 2 నుంచి 3 సిమెంట్ కట్టలు మాత్రమే వాడినారు.దీనివల్ల కాంక్రీట్ బలం లేక తక్కువ కాలంలో పగుళ్లు ఏర్పడతాయి దీర్ఘకాలంలో నీటి ఒత్తిడి తట్టుకోలేక కాంక్రీట్ లైనింగ్ దెబ్బతింటుంది తద్వారా ప్రాజెక్ట్ లక్ష్యం చెదిరిపోతుంది.వర్షపు నీరు కాలువలోకి పోకుండా లోపల అంచున కట్ట కట్టాలి కట్ట కట్టకుండా వదిలేశారు కాలువ అంచుపై కట్ట నిర్మాణం చేయకపోవడం వల్ల వర్షపు నీరు కాలవలోకి చచ్చుకుపోయి కాలువ కట్ట కోతకు గురయినాయి. దీనివలన లైనింగ్ అరిగిపోతుంది కాంక్రీట్ లైనింగ్ క్రింద నీరు లేదా గాలి చేరడం వల్ల లైనింగ్ విరిగిపోతుంది తద్వారా లైనింగ్ స్థిరత్వం దెబ్బ తింటుందని పలువురు వాపోతున్నారు.బయట నుండి మట్టిని తెచ్చి వాడకుండా కట్ట అంచులో ఉన్న మట్టితో రోడ్డు గుంతలు శ్లోపులు నింపి పూడ్చినారు

## ఇసుక బదులు రాక్ డ్రాస్ట్ వాడకం

నూకపంగు రాంబాబు బరాకత్ గూడెం మాట్లాడుతూ కాలువ అంచుల నుండి రోడ్డు గుంతలు పూడ్చడం వల్ల కాలువ కట్టలు లైనింగ్ బేస్ బలహీన పడుతుంది.ఇసుకకు బదులు రాక్ డస్ట్ వాడటం ఎంతవరకు సబబు అని పేర్కొన్నారు..

## క్వాలిటీ కంట్రోల్ అధికారులు దృష్టి సారించాలి

సామాజిక కార్యకర్త మాతంగి ఏసుబాబు.. మాట్లాడుతూ...నాణ్యమైన రివర్ సాండ్ ను 50% వాడవలసి ఉండగా మొత్తం నాసిరకమైన రాక్ డస్టును వాడినారు. చూడడానికి ఒక లారీ ఇసుకను అక్కడ అద్దపోసి ఇన్స్పెక్షన్ కు వచ్చిన క్వాలిటీ అధికారులకు చూపిస్తున్నారు కానీ వాడలేదునీ రైతులు అంటున్నారు. దీనివలన కాంక్రీట్ అతుక్కోవడంలో బలం తగ్గుతుంది. త్వరగా చిట్లిపోవడం, ఊడిపోయే ప్రమాదం ఉంది తద్వారా లైనింగ్ నిర్మాణ జీవితకాలం గణనీయంగా తప్పుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## తూతు మంత్రంలా ఎంబి కెనాల్ కాలువ లైనింగ్ పనులు

లంజపల్లి నాగరాజు రైతు ముకుందాపురం మాట్లాడుతూరైతులకు చివర ఆయకట్టు వరకు నీరు అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముత్యాల బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టింది ఈ లైనింగ్ పనులు తూతూ మంత్రంగా నాణ్యత లోపాలతో నిర్మాణం చేపట్టారు ఈ నిర్మాణంలో సంబంధిత అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు అందినాయి అని గుసగుసలు వినిపిస్తున్నాయి. కావున ఈ పనులను పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని వాపోతున్నారు.



# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

మొదటిపేజీ తరువాయి...







రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు భువనగిరి నియోజకవర్గ పరిధిలోని పోచంపల్లి మండల కేంద్రంలోనీ బాలాజీ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కొక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ,తాము దారిద్ర రేఖకు దిగువనున్న అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించి రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం జరుగుతుందని గతంలో భువనగిరి నియోజకవర్గంలోని 70,265 కార్డులు ఉండేవని కొత్తగా 6166 కార్డులు ఇచ్చామని తెలిపారు. రేషన్ కార్డ్ యూనిట్స్ 19164, నెంబర్ ఆడిషన్స్ 22034, మొత్తం యూనిట్స్ 41198 అని తెలిపారు. భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.భూనాది కాల్వ, ధర్మారెడ్డి కాల్వ, పిల్లాయిపల్లి కాల్వ పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా మిగిలిపోయిన కాలువలకు భూసేకరణ ఎంత త్వరగా చేస్తే అంత త్వరగా నిధులు అందించడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 ఏండ్ల పాటు పేద వారి పై దృష్టి పెట్టలేదని ప్రజాపాలన పేదల ప్రభుత్వం వచ్చాక ప్రతి పేద వారు కడుపు నిండా అన్నం తినాలనే గొప్ప లక్ష్యంతో ఇందిరమ్మ రాజ్యంలో నూతన రేషన్ కార్డుల ద్వారా ప్రతి లబ్ధిదారుకు నెలకు 6 కిలోల చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదవారికి అందుతున్నాయని అన్నారు. అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మహిళలు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే లక్ష్యంగా తీసుకొని ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులు గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి ఏ బియ్యంతో అయితే తింటున్నారో అదే విధంగా ప్రతి పేద ప్రజలు కడుపునిండా అన్నం తినాలని దృఢ సంకల్పనతో గొప్ప కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చిన మొదటిలోనే మహిళలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ప్రజాపాలనలో బాగంగా పేదలు, రైతులు,పై ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తూ అన్ని సంక్షేమ పథకాలతో ముందుకు తీసుకెళ్తుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు. రేషన్ కార్డు అనేది ఒక కల తదనగుణంగా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఇంకను ఎవరైనా అప్లై చేసుకోతే మీ సేవ ద్వారా అప్లై చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రభుత్వం అందిస్తున్న సకల సదుపాయాలు, విద్యా బోధన పై నమ్మకం పెరిగిందని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు మంత్రుల చేతి మీదగా రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్. చౌహన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్య పనులను పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

- విధులకు సక్రమంగా రావడం లేదని , గ్రామ పంచాయతీ పనులపై నిర్లక్ష్యం చేస్తున్నాడంటూ
- గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు చెత్త వేసి గ్రామస్తుల నిరసన



**ఆత్మకూర్ ఎస్, జులై 29 మనం న్యూస్:** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్య పనులు గత కొద్ది కాలంగా జరగకపోవడంతో గ్రామంలో చెత్త పేరుకుపోయిందని గ్రామ పంచాయతీ కార్యదర్శి విధులకు సక్రమంగా రాకుండా పట్టించుకోవడంలేదని గ్రామస్తులు మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు చెత్త వేసి నిరసన వ్యక్తం చేశారు. మన ఊరిలో కార్యదర్శి అంటే చాలామందికి తెలియదని, ఎప్పుడు వస్తాడో తెలియదు గ్రామ పంచాయతీ సమస్యలు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ కార్యదర్శిని పారిశుద్ధ్య పనుల గురించి అడిగితే నువ్వెక్కడ చెప్పుకుంటావో చెప్పుకోపో అంటున్నాడనీ ఆరోపించారు.వాటర్ ప్లాంట్ మీద వచ్చిన డబ్బులతో చెత్త బండి నడపాల్సి ఉండగా గ్రామపంచాయతీ ట్రాక్టర్లు మెకానిక్ షెడ్ లో పెట్టి చెత్త బండి నడిపించడం లేదని ఆరోపించారు. గ్రామంలో వీధిలైట్లు లేవని, మురికి కాలువలు తీయక పోవడం తో దుర్వాసన వస్తుందని ఆరోపించారు.ఉన్నతాధికారులు స్పందించి గ్రామపంచాయతీ పారిశుధ్యపనులను చేపట్టాలని విధులకు సక్రమంగా రాకుండా గ్రామపంచాయతీ పనులు పట్టించుకోకుండా ఉన్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో మాజీ సర్పంచి మందడి శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వంగేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యానాల కృష్ణారెడ్డి,మాజీ వార్డు నెంబర్ కందాల లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బ వీరారెడ్డి, ముడుపు లక్ష్మారెడ్డి, సోమయ్య, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**అనంతగిరి, జులై 29 (మనం న్యూస్ ):** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ పుష్పలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూఎస్ ఆరోగ్యశాఖ వారితో సమన్వయ సమావేశం డాక్టర్ పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మండల అభివృద్ధి అధికారి ఎండి ఇస్సాక్ హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో అధికారులు సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని విడుదల పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు అదేవిధంగా డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ ఈ సమయంలో సీజనల్గా వచ్చే వ్యాధులపై కూడా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాండురంగన్న ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు ఉపేందర్ అనంతలక్ష్మి ఉమామహేశ్వరి యాతాకుల మధుబాబు పంచాయతీ కార్యదర్శులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 29, మనం న్యూస్:** రానున్న స్థానిక జడ్పిటిసి, ఎంపీటీసీ స్థానాలలో బిజెపి గెలవడం ఖాయమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ గంగిడి మనోహర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జైహింద్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ కార్యక్రమం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ మీద పూర్తిగా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఓటమి భయంతోనే 20 నెలలుగా స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని అబద్ధపు ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ చేస్తుందని, బీసీల పక్షపాతి బిజెపి పార్టీ అని ఆయన అన్నారు. ఇద్దరు అంటే ఇద్దరే బీసీమంత్రులకు స్థానం కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు, బిజెపి కేంద్ర క్యాబినెట్లో 65% ఎస్సీ,ఎస్టీ ,బీసీలకు కేంద్ర మంత్రులుగా, రాష్ట్రపతులుగా అవకాశం కల్పించిందని ఆయన గుర్తు చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో జెడ్పిటిసి స్థానాలతో పాటు ఎంపీటీసీ స్థానాలు బిజెపి కైవసం చేసుకోనున్నట్లు తెలిపారు. అందుకు బిజెపి కార్యకర్తలు అందరూ గెలుపు కోసం పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ రమణగోని శంకర్, బచ్చన గోని దేవేందర్, జక్కలి రాజు, దూడల బిక్షం, దాసోజు వెంకటాచారి, భాస్కర్ నరసింహ, బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్, సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి లక్ష్మి వెంకటేష్, వెంకటేష్ గౌడ్, చక్కటి నరసింహ, మరి లక్ష్మీ నరసింహ, కోడూరు బీరప్ప, జరుపుల వినోద్, బిక్షపతి, నందగిరి జగత్, ఆత్కూరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం



**సూర్యాపేట, జూలై 29 (మనం ప్రతినిధి):** మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు, ఇతరులను ప్రమాదంలో పడేస్తున్నారు అని, ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా ప్రతి రోజూ వాహనాల తనిఖీలునిర్వహిస్తున్నాం అని ఎస్పి నరసింహ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.గత వారం రోజులుగా 350 మంది పై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశాను అన్నారు, జరిమానా మార్పు కోసమే అన్నారు. ఎవ్వరూ కూడా మద్యం మత్తులో వాహనాలు తోలవద్దు అని ఎస్పి కోరారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పలుమార్లు పట్టుబడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు అని ఎస్పి హెచ్చరించారు. రోడ్లపై ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలతో ప్రమాదాలు నివారించవచ్చు అని స్పష్టం చేశారు.

## అనాధ ఆశ్రమంలో పండ్లు, బ్రేడ్లు పంపిణీ



**ఆత్మకూర్(ఎం), జులై 29( మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా భువనగిరి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు దండు నవీన్ అనంతరం రాయిగిరిలో ఉన్న సహృదయ అనాధ ఆశ్రమంలో పండ్లు, బ్రేడ్, పంపిణీ చేశారు. ఈ సందర్బంగా దండు నవీన్ మాట్లాడుతూ హరిదీప్ రెడ్డి అన్న ఆయురారోగ్యాలతో ఉండాలని రేపటి భవిష్యత్తు లో ఉన్నతమైన పదవిలో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సూది మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వీట్లు పండ్లు పంపిణీ




**ఆత్మకూరు(ఎం), జూలై 29 (మనం న్యూస్):**యాదాద్రి భువనగిరి జిల్లా పల్లెర్ల గ్రామంలో కేచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జడ్పీ హై స్కూల్, ప్రైమరీ స్కూల్స్, అన్ని అంగన్వాడీ సెంటర్ లలో విద్యార్థులకి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు కొప్పుల హరిదీప్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కేచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నాగయ్య, మంగ శ్రీను, యాట ప్రవీణ్, యాట మల్లికార్జున్, దండు నవీన్, ఉదేశ్, శశి, హరికృష్ణ, మత్యగిరి, మహేష్, రాఖీ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి



- **ఓపిఎస్ ను అమలు చెయ్యాలి**
- **పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి**
- **ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి**
- **మోడల్ స్కూల్ టీచర్ల వేతనాలు 010 పద్దు ద్వారా చెల్లించాలి**
- **తపస్ రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్**

**ఆత్మకూరు(ఎం), జూలై 29(మనం న్యూస్):** ప్రభుత్వం సి పి ఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలని నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేసి ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలనితెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టి పి యు ఎస్ ) తపస్ రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలోభాగంగా ఆత్మకూరు (యం) మండలంలోని వివిధ పాఠశాలలో సభ్యత అభియాన్ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలుచెల్లించాలని ఎస్ఎస్ఏ ఉద్యోగులకు సమ్మెకాలపు వేతనాలు వెంటనే చెల్లించాలని, పెండింగ్ లోఉన్న ఐదు డిఏలతో పాటు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయపోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి తపస్ సంఘ సభ్యత్వం తీసు కొని సంఘంలోసభ్యులుగా చేరడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వన మహోత్సవం



**ఆత్మకూరు ఎస్, జులై 29 (మనం న్యూస్):** వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మౌనిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇండ్లలో కనీసం ఐదు మొక్కలు నాటి పెంచాలని అన్నారు. అహ్లాదకర వాతావరణం ఉన్నప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పూల చెట్లతో పాటు నీడనిచ్చే చెట్లను పండ్ల చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వీరేంద్రనాథ్ శైలజ సిహెచ్ఓ యాదగిరి సూపర్వైజర్లు సైదులు, మాణిక్యమ్మ, కొండ్ల శ్రీను, రాజేంద్రప్రసాద్, ఏఎన్ఎంలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం



**నడిగూడెం,జులై 29 (మనం న్యూస్):** శ్రీ శక్తి సంఘాల్లోని మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేష్ అన్నారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవన్ లో మహిళా సమాఖ్య అధ్యక్షులు,విబీకే లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శ్రీ శక్తి సంఘాల్లోని సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మంజూరు చేసిన రుణాల ద్వారా వ్యాపారాలు వృద్ధి చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు.తీసుకున్న రుణాలను సకాలంలో రికవరీ చేసి మహిళా సంఘాలు బలోపేతానికి సహకరించాలని కోరారు.సమావేశంలో ఐబీడీపీఎం బెనర్జీ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కంభంపాటి సరిత,ఏపిఎం రామలక్ష్మి, సిసి సాంబయ్య,సిబ్బంది జ్యోతి, శ్రీ శక్తి సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



- **ఎసై అజ్మీర రమేష్**

**కొండమల్లేపల్లి, జులై 29 (మనం న్యూస్):** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని క్రాంతి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మత్తు వల్ల కలిగే అనర్థాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమంలో మల్లెపల్లి ఎస్సై అజ్మీర రమేష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు మనుషులపై తీవ్ర ప్రభావం చూపుతాయని, వాటికి బానిసలు కాకుండా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు గురికావద్దని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉన్నత భవిష్యత్తు కోసం అహర్నిషలు శ్రమిస్తూ కళాశాలలకు పంపిస్తున్నారు , వారి కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉందన్నారు. తెలిసీ తెలియని వయస్సులో ప్రేమలో పడి కన్న తల్లిదండ్రులను మోసం చేయరాదని గుర్తు చేశారు. మాదక ద్రవ్యాలు విక్రయించేవారు చిన్నపిల్లలను టార్గెట్ చేస్తారని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులతో మాట్లాడవద్దని, చాక్లెట్లు, స్టిక్కర్ల రూపంలో మత్తు పదార్థాలు ఉండవచ్చని, జాగ్రత్తగా ఉండాల ని సూచించారు. ద్విచక్ర వాహనాలపై లిఫ్ట్ ఇస్తామంటే వెళ్లకూడదని తెలిపారు.సమావేశంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, ఏవో యర్రమాద గోవర్ధన్రెడ్డి, పోలీసు సిబ్బంది ప్రవీణ్, సంతోష్ రెడ్డి, శేఖర్, రమేష్, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న హెల్పింగ్ హాండ్స్ సొసైటీ



**కొండమల్లేపల్లి, జూలై 29 (మనం న్యూస్):** కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్త బావి గ్రామానికి చెందిన పిల్లి బుచ్చయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి గుండెపోటు రావడంతో దేవరకొండ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న కే.ఎం.పి హెల్పింగ్ హాండ్స్ సొసైటీ వారు తమ వంతుగా కుటుంబ పెద్దను కోల్పోయిన బుచ్చయ్య కుటుంబానికి పదివేల(10000) రూపాయల ఆర్థిక సహాయం యాన్ని అందించడం జరిగింది . కార్యక్రమంలో ఏరుకొండ రాము, మాజీ ఎంపిటిసిలురమావత్ రాజు, పిల్లి రామస్వామి తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన బద్దం



**నల్లగొండ, జూలై 29 (మనం న్యూస్ ):** తిప్పర్తి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బిల్లులు వచ్చే విధంగా అధికారులు పనిచేస్తున్నారని ఇప్పటికే నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు మొదటి విడత వచ్చాయని తిప్పర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ అన్నారు. మంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలోని నూకల వారి గూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ ఏఈ తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా బద్దం సుధీర్ మాట్లాడుతూ తిప్పర్తి మండల కేంద్రంలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు ఇల్లు లేని ప్రతి ఒకరికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సాయసాకారాలతో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరికి ఇవ్వడం జరిగిందని తిప్పర్తి మండల అభివృద్ధి చేయంగా పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కుక్కల రమేష్ రెడ్డి. గుండు శ్రీను. వంగూరి గిరి. రాగి బాలు. మహమ్మద్ గౌస్. తుమ్మల నాగరాజ్. నూకల సైదులు. గుండెబోయిన సైదులు. గుండెబోయిన శ్రీను. గుండెబోయిన అశోక్. సోమనబోయిన నాగరాజు. అనిల్ రావుల సందీప్ పిట్టల మధు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈత చెట్ల ఎదుగుదలకు కృషి చేయాలి



**పెన్ పహాడ్, జూలై 29 (మనం న్యూస్):** ఈత చెట్ల ఎదుగుదలకు గౌడ సోదరులు కృషి చేయాలని ఎంపీడీవో జానయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని గౌడ కులస్తులకు కేటాయించిన స్థలంలో గౌడ సంఘం, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా ఈత మొక్కలను నాటి మాట్లాడారు గౌడ సోదరులు కేటాయించిన భూమిలో సుమారు 200 మొక్కలను నాటడం జరిగిందని మొక్కలు నాటి వాటిని వదిలేయకుండా మొక్కల సంరక్షణకు తోడ్పాటును అందిస్తే భవిష్యత్తులో ఆ మొక్కలు ఎదిగి వారి కుటుంబాలకు ఆదాయం చేకూర్చేవిగా పెరుగుతాయని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఏపీఓ రవి, టిఏ రామ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఫీల్ అసిస్టెంట్ బేగం, గౌడ సొసైటీ చైర్మన్ రాజలింగం, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**తుంగతుర్తి, జూలై 29,( మనం న్యూస్ ):** వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల గురించి డాక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో ఆరోగ్య విస్తరణ అధికారికి రవికుమార్ తో కలిసి మంగళవారం అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షాకాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్,,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,ఆశాలు చిత్తలూరి రమ, బైరు లీలమ్మ, వడ్లకొండ మేరమ్మ, బుర్ర పద్మ, ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో అందించాలి



**పెన్ పహాడ్ జూలై 29 (మనం న్యూస్):** మండలంలోని సింగారెడ్డి పాలెం,చిదెళ్ల గ్రామాలలో గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని ఎంపీడీవో జానయ్య మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగారెడ్డి పాలెం గ్రామంలో నిర్మించిన 128 డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కేటాయించిన వారు నివాసం ఉంటుండగా మిగిలిన 24 ఇండ్లలో ఎవరికి కేటాయించకుండానే కొందరు నివాసముంటున్నారని దీంతోపాటు చిదేళ్ల గ్రామంలో నిర్మించిన 125 డబల్ బెడ్ రూమ్ ఇండ్లల్లో ఎవరికి కేటాయించిన వాటిలో వారు ఉండకుండా ఇష్టారీతిగా ఉంటున్నారని అంతేకాకుండా మిగిలి ఉన్న 25 ఇండ్లను కొందరు ఆక్రమించుకొని ఉంటున్నారని వీటిని పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశీలించి అక్కడ ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించాలని స్థానిక అధికారులకు సూచించడం జరిగిందన్నారు అనంతరం చీదెళ్ల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాంబాబు, ఏపీవో రవి, పంచాయతీ కార్యదర్శులు అఖిల్, రమేష్ నాయక్, పాఠశాల, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యార్థులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# చిట్యాల గ్రీన్ గ్రో పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ



**చిట్యాల, జులై 29(మనం న్యూస్):** నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రో పాఠశాలలో తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పోతరాజులు , దుర్గామాత, ఎల్లమ్మ రూపంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దుస్తులు ధరించి బోనాలు ఎత్తి అలరించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే జరుపుకునే బోనాల పండుగ ప్రకృతిని దేవతలుగా మలుచుకొని పూజిస్తామని. బోనం అంటే భోజనం అని ఇందులో రోగ నిరోధ శక్తిని పెంచే పాలు, పెరుగు ,బెల్లం, పసుపు , ఉపయోగించి బోనం తయారుచేసి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తామని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోలా గోవర్ధన్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిసిలకు 42% రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటే సహించేది లేదు

- బీసీ ఎంపీలందరు బీసీ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చే విధంగా కృషి చేయాలి
- బీఆర్ఎస్, బీజేపీలు తప్పుడు గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలి
- బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్



**నల్లగొండ, జూలై 29( మనం న్యూస్ ):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలును అడ్డుకునే ప్రయత్నాలను సహించేది లేదని, బీసీ ఎంపీలందరు పార్లమెంట్ లో బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా కృషి చేయాలని మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ హితవు పలికారు.ఈ సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పెంపుపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అదేపనిగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చినా, ఆర్డినెన్స్ తెచ్చినా కోర్టుల్లో నిలవదనే గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని హితవు చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, కేంద్రమంత్రి బండి సంజయ్ బీసీ రిజర్వేషన్లపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్రానికి పంపి 3 నెలలు గడిచిందన్నారు. అయినా నేటికీ దానికి ఆమోదం తెలపకుండా బీసీలకు అన్యాయం చేస్తూ, మత ప్రాతిపదికన రిజర్వేషన్లు అంటూ తప్పించుకోవడం వారి దివాలాకోరుతనానికి నిదర్శనమని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం బీసీలకు అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్లలో సైతం ముస్లిం సమాజం ఉన్నదని గుర్తుచేశారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలైన చాలా రాష్ట్రాల్లో ముస్లింలకు రిజర్వేషన్లను మత ప్రాతిపదికన అమలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్లో కూడా ఉందన్నారు. ఇక బీఆర్ఎస్ నేతలు కేసీఆర్ ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయంలో పాలుపంచుకొని ఈ రోజు బీసీ రిజర్వేషన్లు పెంచాలని మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందన్నారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలని కేంద్ర ప్రభుత్వం పై బీఆర్ఎస్ ఢిల్లీలో ధర్నా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగోని వెంకట్, జె. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి సన్నాహక సభను జయప్రదం చేయండి

- గ్రామస్థాయిలో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం
- జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు

**గరిడేపల్లి,జూలై 29,(మనం న్యూస్)** : ఆగస్టు ఒకటిన హుజూర్నగర్ లో జరిగే చేయూత పెన్షన్ దారుల జిల్లా స్థాయి సన్నహాక సభను జయప్రదం చేయాలని ఎం.ఆర్.పి.ఎస్ మరియు ఎం.ఎస్.పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు.మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఎం.ఆర్.పి.ఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎం.ఆర్.పి.ఎస్ మరియు ఎం.ఎస్.పి అనుబంధ సంఘాల బలోపేతం చేయడానికి గ్రామస్థాయిలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనీఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4 వేల రూపాయలు,వికలాంగులకు 6000 వేల రూపాయలు,పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయల పెన్షన్ పెంచాలని ఆగస్టు13 న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ ల మహాగర్జన సభను జయప్రదం చేయుట కొరకై ఆగస్టు ఒకటిన హుజూర్నగర్ లో వికలాంగుల చేయూత పెన్షన్ దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ సభకు పెద్ద ఎత్తున వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలు వితంతువులు పాల్గొని జయప్రద చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎం.ఆర్.పి.ఎస్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ,ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ,నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ,ఎం.జె.ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ,ఎం.ఎస్.పి నియోజకవర్గ నాయకులు గుండె పొంగు బాబు,తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి,ఎం.ఆర్.పి.ఎస్,ఎం.ఎస్.పి కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న తో పాటు వితంతువులు,వికలాంగులు,ఫైలేరియా,గీత కార్మికులు,గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు,విద్యార్థులు పలువురు పాల్గొన్నారు



# ప్రైమరీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భువనగిరి ప్రతినిధి, జులై 29 (మనం న్యూస్):** ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పీ.హెచ్.సీని సందర్శించి ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆసుపత్రి లోని అన్ని రూమ్ లని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆసుపత్రి కి వచ్చిన రోగులతో మాట్లాడి జబ్బు నయమయ్యేందుకు మందులు ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు, వాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. ఆలేరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్పుటం టెస్ట్ తీసుకోవడానికి టెక్నీషియన్స్ లేక ఇబ్బంది భువనగిరి ఆసుపత్రికి కి పంపవలసి ఉంటుందని వైద్యులు కలెక్టర్ తెలియజేయడంతో వెంటనే డి.ఎం.ఎచ్ ఓ తో మాట్లాడి వెంటనే టెక్నీషియన్ తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి



**యాదగిరిగుట్ట, జూలై 29 (మనం న్యూస్):** మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో మద్యాన భోజనం పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి విద్యార్థులకు భోజనం వడ్డించారు. ఈరోజు పాఠశాలకు ఎంతమంది విద్యార్థులు వచ్చారని, వారందరికీ సరిపోను భోజనం వంట చేశారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా ఎన్ని అడ్మిషన్స్ వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధముగా బోధించి వెనకబడిన సబ్జెక్టుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి విద్యార్థులను చదివించి పరీక్షలలో మంచి ఉత్తీర్ణత శాతం పొందేలా కృషి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# మొబైల్ టీవీ ఎక్స్రే పరికరానికి ఆర్థిక సాయం అందించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ --జులై 29( మనం న్యూస్ ):** టీబీ కేసులను అప్పటికప్పుడే నిర్ధారించేందుకు ఉద్దేశించి అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొబైల్ టి బి ఎక్స్రే పరికరానికి ఆర్థిక సహాయం అందించిన మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. ఈ మేరకు మిర్యాలగూడ రైస్ మిల్లర్ అసోసియేషన్, జిల్లా రైస్ మిల్లర్లు మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ ను కలిసి ఏ ఐ టి బి మొబైల్ ఎక్స్ రే మిషన్ నిమిత్తం 18 లక్షల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ తసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల వైద్య సేవల కు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ముందుకు వచ్చి అత్యాధునిక ఏఐ టీబి మొబైల్ ఎక్స్ రే యంత్రానికి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు.ఈ ఎక్స్రే యంత్రం ద్వారా అక్కడికక్కడే రోగికి పరీక్షలు నిర్వహించి టీబీని నిర్ధారించవచ్చని తెలిపారు .జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మిర్యాలగూడ రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష్యులు గౌరు శ్రీనివాస్ కార్యదర్శి వెంకట రమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గంటా సంతోష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, నల్గొండ సంఘం అధ్యక్షులు నారాయణ, కార్యదర్శి భద్రాద్రి తదితరులు ఉన్నారు.

# పలు ప్రభుత్వ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**చిలుకూరు, జూలై 29 (మనం న్యూస్):** ద్యార్థులు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకొన్ని దాన్ని సాధించుటకి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ ఎస్ ని, అంగన్వాడీ కేంద్రం ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల, పశు వైద్యాశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీ హెచ్ ఎస్ నందు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని గత సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ చూపెట్టిన విద్యార్థులకి బహుమతులు ఇచ్చామని ఈ సంవత్సరం కుడా ఇస్తామని బాగా చదువు కోవాలని జీవితంలో స్థిర పడాలంటే పదవ తరగతి మొదటి మైలు రాయి అని జీవితంలో స్థిర పడాలంటే వచ్చే 5,6 సంవత్సరాల తరువాత ఏమి చదవాలో పదవ తరగతి లోనే నిర్ణయించుకోవాలని తెలిపారు.తెలుగు, ఇంగ్లీష్ బాషలపై పట్టి సాధించిన తదుపరి భవిష్యత్ కొరకు మ్యాథ్స్, సైన్స్ బాగా చదవాలని పదవ తరగతి జీవితానికి టర్నింగ్ పాయింట్ అని అన్నారు.విద్యార్థులు సబ్జెక్ట్ పై విజ్ఞాన్ని పెంచుకొని శిక్షణ ద్వారా స్కిల్స్ పెంచుకోవాలని తదుపరి పర్సనాలిటీ ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థిలకి కంప్యూటర్ పై, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలపై ప్రాథమిక అవగాహన కోసం పాఠశాలకి కంప్యూటర్ ల్యాబ్ త్వరలో మంజూరు చేస్తామని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికి గుర్తింపు వ్యక్తి తో రాదని హోదా ద్వారానే వస్తుందనివిద్యార్థులు క్రమశిక్షణ తో మెలిగి ఇష్టంగా చదవాలని, 5,6 సంవత్సరాల తర్వాత ణా గుర్తింపు ఏంటి అని ఇప్పటి నుండే అలోచించి ఆ దిశగా అడుగులు వేయాలని, మార్గం మధ్యలో ఎన్ని అడ్డొకులుఎదురైనా అదిగమించి జీవితంలో ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోని తల్లి తండ్రిలకి, పాఠశాలకి, ఊరుకి, జిల్లాకి, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తేవాలని ఆకాక్షించారుభవిష్యత్ లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలకి చేరుకొని పదిమందికి సహాయం చేయాలని ఆకాక్షించారు. అంతకుముందు అంగన్వాడీ కేంద్రం నందు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం జిల్లా కలెక్టర్ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లల పేర్లు అడిగి తెలుసుకున్నారు.ధరణి అనే పాప తెలంగాణ లోని 33 జిల్లా ల పేర్లు కలెక్టర్ కి వివరించగా కలెక్టర్ అభినందనలు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ని కలెక్టర్ తనిఖీ చేశారు. గర్భిణీల వివరాలు అడిగి తెలుసుకొని ప్రభుత్వ హాస్పిటల్ లోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని తెలిపారు.ఓపీ రిజిస్టర్, ఏ ఎన్ సి రిజిస్టర్ పరిశీలించారు.పశు వైద్యశాలని సందర్శించి వర్షాకాలంలో పశువులకి వాక్సిన్స్ వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధ్రువకుమార్, ఎంపిడిఓ గిరిబాబు,ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి,ఆయుష్ డాక్టర్ సుశీల, స్టాప్ నర్సు రజని,పంచాయతీ కార్యదర్శి షరీఫ్, ఉపాధ్యాయులు,అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన శకానికి నాంది - నైపుణ్యాభివృద్ధికి సరికొత్త దిశ..

- **ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దిన విశ్వవిద్యాలయం**
- **డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**

**నల్లగొండ -జిల్లా 29 (మనం న్యూస్,):** డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తన 40 ఏళ్లకు పైగా సుదీర్ఘ ప్రస్థానంలో ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది. 1982లో భారతదేశపు మొట్టమొదటి సార్వత్రిక విశ్వవిద్యాలయంగా స్థాపించబడిన ఆరు లక్షల మందికి పైగా విద్యార్థులకు, ముఖ్యంగా మహిళలు, గ్రామీణ, గిరిజన, వెనుకబడిన వర్గాల వారికి ఉన్నత విద్యను అందించింది.

**నూతన లోగో ఆవిష్కరణ దూరదృష్టి: కొత్త లోగోను ఆవిష్కరించింది, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్ దృష్టికి ప్రతీక.**

'అప్పో దీపోభవ' సూక్తిని చలన సూత్రంగా చేసుకుని, ఆధునిక భారత జాతి నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ చదువుకు ఇచ్చిన ప్రాధాన్యాన్ని దిక్సూచిగా మార్చుకుంటూ ముందుకు కదులుతోంది. విశ్వవిద్యాలయం ఇకపై కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ మరియు ప్రత్యక్ష ఉపాధి కల్పనపై దృష్టి సారిస్తుంది.

## గ్రాడ్యుయేట్ ఎంప్లాయబిలిటీ ఫ్రేమ్వర్క్ - కీలక కార్యక్రమాలు:

కెనడాలోని కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ సహకారంతో రూపొందించిన గ్రాడ్యుయేట్ ఎంప్లాయబిలిటీ ఫ్రేమ్వర్క్ కింద పలు నూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టింది:

## స్టిపెండ్-ఆధారిత విద్యా కార్యక్రమం

: అండర్గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవంతో పాటు నెలకు ₹7,000 నుండి ₹24,000 వరకు స్టైఫండ్ పొందే అవకాశం.రాస్కీ తో ఒప్పందం. ప్రారంభంలో 10,000 మంది విద్యార్థులను, అందులో సగం మంది మహిళలను, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని లక్ష్యం. ఈ ప్రోగ్రామ్: ప్రభుత్వ సంస్థ వి హబ్ భాగస్వామ్యంతో ఏటా 2,000 మంది మహిళా విద్యార్థులకు ఆవిష్కరణ, వ్యవస్థాపకత మరియు నాయకత్వ నైపుణ్యాలలో శిక్షణ.

## వ్యూహాత్మక నైపుణ్య సహకారాలు

స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్తో కలిసి ఏటా 5,000 మంది గ్రామీణ, గిరిజన విద్యార్థులకు స్వల్పకాలిక వృత్తి కోర్సులు.సింగరేణి కాలరీస్ కంపెనీ సహకారంతో ఏటా 10,000 మందికి, దశాబ్దంలో ఒక లక్ష కుటుంబాలకు ఉన్నత విద్యావకాశాలు.ఏటా 10,000 మంది గ్రాడ్యుయేట్లకు కీలకమైన ఆంగ్ల భాష మరియు జీవన నైపుణ్య శిక్షణ.

## సమత ఫ్రీషిప్లు నిపుణ ఫెలోషిప్లు

సమత ఫ్రీషిప్ కింద ఆదివాసీలు, ప్రాచీన గిరిజనులు, ట్రాన్స్జెండర్లు, శారీరక వికలాంగులు మరియు దివ్యాంగులకు ఎలాంటి రుసుము లేకుండా ఉచిత ఉన్నత విద్య. నిపుణ ఫెలోషిప్లు కింద అన్ని వెనుకబడిన వర్గాలకు నైపుణ్యాభివృద్ధి, వృత్తి శిక్షణ మరియు భాషా అభ్యాసానికి విశ్వవిద్యాలయం పూర్తి ఆర్థిక సహాయం. ఏటా కనీసం 5,000 మంది విద్యార్థులకు లబ్ధి. యూజీసీ నూతన లాటరల్ ఎంట్రీ పాలసీ: సరళమైన డిగ్రీ ప్రవేశ నిబంధనలు. ఒకేసారి రెండు డిగ్రీలు (డ్యూయల్ డిగ్రీలు), పాలిటెక్నిక్, ఐటీఐ వంటి నైపుణ్య ఆధారిత కోర్సులకు క్రెడిట్ ఇంటిగ్రేషన్. ఇంజినీరింగ్ విద్యార్థులు బీఎస్సీ వంటి కోర్సులు ఏకకాలంలో చదివే అవకాశం. ఇంజినీరింగ్ డ్రాపౌట్లు కూడా డిగ్రీ పూర్తి చేసుకునే అవకాశం.

## భవిష్యత్ లక్ష్యం...

రాబోయే దశాబ్దంలో తెలంగాణలోని ప్రతి ఇంటికీ చేరువయ్యి, నైపుణ్యం ఆధారిత, ఉపాధి ఆధారిత విద్యను అందరికీ నిజం చేయాలని ఆశిస్తోంది.ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మాతో కలిసి రావాలని, సామాజిక మాధ్యమాల ద్వారా ఈ అవకాశాల గురించి అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తోంది అనీ డా,, గొల్లబోయిన అంబేద్కర్ పేర్కొన్నారు.

